
సాక్షి గుంటూరు

ఆదివారం । 5 । మే । 2024



వీనుల విందుగా శాస్త్రీయ సంగీత కచేరి

నగరంపాలెం: లక్ష్మీపురం శ్రీత్యాగరాజ స్వామి కళావేదికపై శనివారం త్యాగరాజ స్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి అలరించింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.90అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.

దుర్గమ్మ సేవలో ..



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): బెజవాడ దుర్గమ్మను దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.

న్యూస్‌రీల్

పలు రైళ్లు రద్దు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందని డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్ శనివారం వెల్లడించారు. గుంటూరు–సికింద్రాబాద్(12705), సికింద్రాబాద్–గుంటూరు(12706), గుంటూరు – సికింద్రాబాద్(17201), సికింద్రాబాద్–గుంటూరు(17202) రైళ్లు ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు అలాగే ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు గమనించి సహకరించాల్సిందిగా తెలిపారు.

ప్రధాని పర్యటనకు భద్రత ఏర్పాట్లు పరిశీలన



గన్నవరం: ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయవాడ పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ముందస్తు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయిమ్ అజ్మీ నేతృత్వంలో అధికారుల బృందం విమానాశ్రయంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రధాన మంత్రి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రధాని కాన్వాయ్ కొనసాగే జిల్లా పరిధిలోని రోడ్డు మార్గాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిని సందర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వైద్య సదుపాయలను అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. డీఎస్పీ జయసూర్య, ఎయిర్‌పోర్ట్ భద్రతాధికారి వెంకటరత్నం, ట్రైనీ డీఎస్పీ శ్రీవేద తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్, ఆరోగ్య పరీక్షల శిబిరం

గుంటూరు మెడికల్: ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ శిబిరాన్ని గుంటూరు జీజీహెచ్ శుశ్రుత హాలులో సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి శనివారం తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 240 మంది హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు ఓరల్ పోలియో, మెదడువాపు నివారణ, ఇన్‌ఫ్లూయంజ (ఫ్లూ) నివారణకు వ్యాక్సిన్లు వేసి, వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని హజ్‌యాత్రకు వెళ్లే యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3500, గరిష్ట ధర రూ.6000, మోడల్ ధర రూ.4800 వరకు పలికింది.

ట్రావెల్స్ బస్సు బోల్తా

తప్పిన పెను ప్రమాదం



అద్దంకి రూరల్: డ్రైవర్ నిద్ర మత్తుతో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రోడ్డు సైడు మార్జిన్‌లో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ప్రయాణికులంతాసురక్షితంగా బయటపడ్డారు. అద్దంకి మండలంలోని గోవాడ డొంక వద్ద శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. హైద్రాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శుక్రవారం రాత్రి అక్కడ నుంచి 35 మంది ప్రయాణికుల్ని ఎక్కించుకుని చెన్నై వెళ్తోంది. మార్గంమధ్యంలోని మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిపైనున్న అద్దంకి మండలంలోని గోవాడ డొంక వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారడంతో బస్సు రోడ్డు సైడు మార్జిన్‌లోకి దూసుకుపోయి తిరగబడింది. లోపలున్న ప్రయాణికుల్ని స్థానికులు, హైవే పోలీసులు బస్సు అద్దాలు పగులగొట్టి బయటకు తీసుకొచ్చారు. ముగ్గురికి మాత్రమే స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికుల్ని హైవే పోలీసులు వెనుక వస్తున్న బస్సులో ఎక్కించి వారి గమ్యాలకు తరలించారు.

మసకా.. మతిమరుపా!

అభివృద్ధిపై చంద్రబాబు దుష్ప్రచారం

- ఈ రోడ్లు బాగోలేదట...
- గుంటూరును గుంతలూరుగా మార్చింది బాబే
- యూజీడీ పేరుతో రూ. కోట్లు దోచుకొని, నగర ప్రజలకు నరకాన్ని చూపిన టీడీపీ నాయకులు
- వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే రోడ్లకు మరమ్మతులు
- గత ప్రభుత్వ కాలంలో యూజీడీ వలన పూర్తి స్థాయిలో అధ్వానమైన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు



గుంటూరు నగరంలోని కొరిటెపాడు రోడ్డు



చంద్రమౌళినగర్ రోడ్డు



జేకేసీ కళాశాల రోడ్డు

చంద్రబాబు రోడ్ షో చేసిన రోడ్లు ఇవి..

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ''గుంటూరులో జగన్ రెడ్డి ఒక్క రోడ్డుపైన తట్టడు మట్టి వేశాడా? గుంటూరులో రోడ్లు బాగున్నాయా అని అడుగుతున్నా.. కనీసం గుంటూరు పట్టణంలోనైనా రోడ్లు బాగున్నాయా? గుంటూరు రోడ్లు చాలా విశాలమైన రోడ్లు. వాటిని బాగు చేస్తే గుంటూరు నగరం చాలా సుందర నగరం అవుతుంది. జగన్ రెడ్డి ఒక్క రోడ్డునైనా బాగు చేశాడా అని అడుగుతున్నా? మొత్తం భ్రష్టుపట్టించారు. డ్రైనేజీల్లో పూడికలు తీయలేదు.'' ఇవి రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ...

యూజీడీ పేరిట దోపిడీ చేసిన గత ప్రభుత్వం

చంద్రబాబునాయుడు ఎన్ని అబద్ధాలు చెబుతాడో అనేదానికి గుంటూరులో రోడ్‌షో నిర్వహించిన ఈ రోడ్లే సాక్ష్యం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.400 కోట్లతో నగరంలో రోడ్లను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. గత ప్రభుత్వం గుంటూరును గుంతలూరుగా మార్చేసింది. గుంటూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ పథకం పేరుతో భారీ దోపిడీకి తెరలేపింది. నామమాత్రంగా పనులు చేసి చేతులు దులిపేసుకున్నారు. నగరంలో రోడ్లన్నీ తవ్వేసిన తర్వాత నిర్మాణ సంస్థ చేతులెత్తేసింది. అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ఎన్నికల ముందు ఎవరి వాటాలు వారు తీసుకుని పనులు వదిలేశారు. దాదాపు మూడేళ్లు నగర ప్రజలు నరకం చూశారు. రోడ్లన్నీ తవ్వేసినా పనులు పూర్తి కాకపోవడంతో వాటిని పునరుద్ధరించడం సాధ్యం కాలేదు. వర్షాకాలంలో రోడ్లపైకి వెళ్లి గోతుల్లో పడి పలువురు ప్రమాదానికి లోనయ్యారు. రోడ్లపై ఎంత పెద్ద గోతులు ఉన్నా కనీసం మట్టితో పూడ్చేందుకు కూడా నిర్మాణ సంస్థ కూడా ముందుకు రాలేదు. యూజీడీ నిర్మాణ పనులు నిలిచిపోవడంపై రోడ్లపైకి రావాలంటేనే జనం బెంబేలెత్తిపోయారు. ముఖ్యంగా రాత్రిళ్లు గుంతలమయంగా ఉన్న రోడ్లలో ప్రమాదాల బారిన పడుతూ నరకయాతన అనుభవించారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లను మళ్లీ పునరుద్ధరించింది. వారు మూడేళ్లు డ్రైనేజీ పనులు చేసినా 40 శాతం పైపులైను నిర్మాణ పనులు, 30 శాతం మ్యాన్‌హోల్స్ ఏర్పాటు, 10 శాతం ఇన్‌స్పెక్షన్ చాంబర్ల నిర్మాణ పనులు కూడా పూర్తి కాలేదు. కమీషన్లకు కక్కుర్తి పడి పొలాల్లో, జనావాసాలు లేని ప్రాంతాల్లో పైప్ లైన్, మ్యాన్ హోల్స్ వేసి ప్రాజెక్టుని నిర్వీర్యం చేశారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కూడా పూర్తి చేయలేదు. నగరంలో 230 కిలోమీటర్ల మేర రోడ్లు తవ్వి వదిలేయడంతో నిత్యం ప్రమాదాలు బారిన పడ్డారు.

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు.. నూతన రోడ్లు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముందు నగరంలో యూజీడీ వలన దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టి నగర ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కల్పించారు. నూతన సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కేవలం యూజీడీ వలన నాశనం చేసిన రోడ్లను ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయడానికే సుమారు రూ.50 కోట్లను ఖర్చు చేయాల్సి వచ్చింది. నగరంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం నగరంలో 537 అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్ల విస్తరణతో పాటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. యూజీడీ వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, నూతన సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. సుమారు ఈ నాలుగేళ్ల కాలంలో రూ.491.79 కోట్ల తో తూర్పులో 792, పశ్చిమలో 918, ప్రత్తిపాడులో 150 వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.

రోడ్ల విస్తరణపై దృష్టి.. పార్కుల అభివృద్ధి

ఇవే కాకుండా రోడ్లు ఇరుకుగా ఉండి ట్రాఫిక్ ఇబ్బందులు వస్తుండటంతో రోడ్ల విస్తరణపై దృష్టి సారించారు. తొలివిడతగా నందివెలుగు రోడ్, కుగ్లర్ హాస్పిటల్ రోడ్, పెద్ద పలకలూరు రోడ్, ఏటీఅగ్రహారం, డొంక రోడ్లను విస్తరించారు. నగరంలో 22 పార్కులను సుమారు రూ.9 కోట్లతో అభివృద్ధి చేయడంతో నూతన శోభను సంతరించుకున్నాయి. అలాగే నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు, రిజర్వ్ సైట్‌లను గుర్తించి, వాటిని కూడా ప్లే సెంటర్స్, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. కొరిటెపాడు, సమ్మర్ పేట, చుట్టగుంట చెరువులను కూడా అధిక ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని 15 ఐలాండ్స్‌ని రూ.2.56 కోట్ల అంచనాలతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 42 కిలోమీటర్ల మేర ఉన్న సెంట్రల్ డివైడర్లను జగనన్న హరిత వనాలలో భాగంగా రూ.6.24 కోట్ల అంచనాలతో అందమైన మొక్కలతో నిర్వహణ చేస్తున్నారు.

నగర సుందరీకరణకు పెద్దపీట

స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో మెరుగైన ర్యాంక్ లక్ష్యంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నగరాన్ని సుందరీకరించడానికి, చెత్త రహిత నగరంగా తీర్చి దిద్దడానికి పలు చర్యలు చేపట్టింది. డివైడర్లు, కార్పొరేషన్ గోడలపై రకరకాల పెయింటింగ్ వేసి ఆహ్లాదకరంగా మార్చారు. దీని కోసం సుమారు రూ.48 లక్షలు ఖర్చు చేశారు. ఇవన్ని పక్కన పెట్టి కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా చంద్రబాబు, తెలుగుదేశం నేతలు మాట్లాడటంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ఎన్నికల ప్రక్రియలో ఈవీఎం కమీషనింగ్ కీలకపాత్ర

ఏసీ కాలేజీలో ఈవీఎం కమీషనింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



నెహ్రూనగర్: ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో ఈవీఎంల కమీషనింగ్‌కి అత్యంత ప్రధానమైన పాత్ర ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఈవీఎంల కమీషనింగ్ సెంటర్ అయిన ఏసీ కాలేజీని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఐటీ నోడల్ అధికారి రఘులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తొలుత ఒక్కో ఈవీఎం కమీషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంత మంది సిబ్బందిని కేటాయించింది తదితర వివరాలను రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకమని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కమిషనింగ్ చేసిన వాటిని మాక్‌పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో సమస్య ఎదురైన వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎన్నికల ముందు రోజు తూర్పు నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏసీ కాలేజీలోనే ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని, డిస్ట్రిబ్యూషన్‌కు సెక్టార్ అధికారుల వారీగా బాధ్యతలు కేటాయించాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు.

ప్రచార పర్వం



వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ అభ్యర్థి, మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితో కలిసి స్థానిక 25వ డివిజన్‌లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. - పట్నంబజారు



వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేబ్రోలు మండలం గొడవర్రు, గుండవరం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా చోట్ల ప్రజలు ఘన స్వాగతం పలికారు. సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. - చేబ్రోలు



వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ 46వ డివిజన్ నగరాలులో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లో గడపగడపకు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. - గుంటూరు రూరల్

మలిదశలోనూ మరువని బాధ్యత

ఆ కళ్లు ఎన్నో ఎన్నికలను చూశాయి. వారి వయస్సు ఎన్నో అనుభవాలను జ్ఞాపకాలుగా మార్చుకుంది. వారి ఉనికి ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలిచింది. వారి సలహాలు ఎందరికో మార్గదర్శకాలుగా మారాయి. కాలం తమ వయస్సును మరింత వేగంగా ముందుకు తీసుకెళుతున్నా.. దృఢమైన సంకల్పంతో వారు సాగించే పయనం నేటి యువతరానికి స్ఫూర్తిని కలిగిస్తుంది. ఎనిమిది పదులు దాటినా తమ బాధ్యతలకు ఏ మాత్రం సడలింపు ఇవ్వకుండా బాధ్యతగల పౌరులుగా హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఓటు సైతం వేశారు. మలివయసులోనూ ప్రజాస్వామ్య ముఖ్య క్రతువులో ఉత్సాహంగా పాల్గొన్న వీరిని చూసి నేటితరం ఎంతో నేర్చుకోవాలి. ఈ సందర్భంగా తొలి తరం ఓటర్లు తమ అనుభవాలను 'సాక్షి'తో పంచుకున్నారు. – గుంటూరు వెస్ట్

- 85 ఏళ్ల పైబడిన వయసులోనూ ఉత్సాహంగా ఓటింగ్
- ఓటు వేయని వారికి ప్రశ్నించే అర్హత ఉండదు
- యువత ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపు
- ఓటింగ్‌పై పెద్దల అభిప్రాయాలు..

భారత ఎన్నికల సంఘం తొలిసారి 85 ఏళ్ల పైబడిన వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ సదుపాయం కల్పించింది. దీన్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 85 ప్లస్ విభాగంలో 347 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3న నుంచి హోం ఓటింగ్ ప్రారంభమయ్యింది. 11 అధికార బృందాలు హోం ఓటింగ్‌లో పాల్గొన్నాయి. కాగా తొలి రోజే 210 మంది వృద్ధులు తమ ఓటు హక్కును అత్యంత ఉత్సాహంగా వినియోగించుకున్నారు. నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించారు. ఎన్నికల సిబ్బంది కూడా వారికి అన్నింటా సహకరించి వారి బాధ్యతను వారు నిర్వహించి మన్ననలు పొందుతున్నారు.



హోం ఓటింగ్‌లో వృద్ధులతో ఓటు వేయిస్తున్న అధికారులు, సిబ్బంది

సదుపాయాలు అనుభవిస్తున్నాం కదా..



ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు అనుభవిస్తున్నాం కదా. మరి ఓటు వేయకపోతే ఎలా? నేను దాదాపుగా 1950 నుంచి ప్రతి ఎన్నికలకు క్రమం తప్పకుండా ఓటు వేస్తున్నాను. నా విద్యార్థులకు, కుటుంబ సభ్యులకు కూడా అదే నేర్పించాను. ఈ దేశంలో యువత ఎంతో పవర్‌ఫుల్. వారు ఓటు వేయడంతోపాటు మిత్రులు, బంధువులతోనూ ఓటు వేయించాలి. హోం ఓటింగ్ విధానం చాలా బాగుంది. జిల్లా అధికారులు చక్కని ఏర్పాట్లు చేశారు.

– బి.విజయ సువార్త, (92) విశ్రాంత ఉపాధ్యాయురాలు

హక్కు కావాలంటే బాధ్యత గుర్తించాలి



ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి స్వాతంత్ర్యం సాధించారు. కనీసం ఓటు హక్కును కూడా వినియోగించుకోకపోతే ఎలా..? ఈ దేశంలో అర్హత ఉన్నవారంతా ఓటు వేయాల్సిందే. హక్కులు కావాలంటే బాధ్యతలను గుర్తించాలి. మా కుటుంబంలో అర్హత ఉన్న వారంతా ఓటు వేయాల్సిందే. 1957 నుంచి ఓటు వేస్తున్నాను. అందులోనూ మా పోలింగ్ బూత్‌లో మొదటి ఓటు నాదే.

– జి.లలిత కుమారి, (87) విశ్రాంత లైబ్రేరియన్

పరిస్థితి మారుతోంది



అప్పట్లో విద్య లేకపోవడం వల్ల చాలా తక్కువ శాతం ఓటింగ్‌లో పాల్గొనేవారు. ఎన్నికల సందర్భంలో వీధిలో దండోరా వేయించి చెప్పడం నాకు తెలుసు. గడిచిన 20 ఏళ్లలో దేశంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం అనేక మార్పులు తీసుకొచ్చింది. గొప్ప నాయకులను పొందాలంటే ముందుగా బాధ్యతగల ఓటర్లుగా ఉండాలి. నేను ఏనాడూ ఓటు వేయకుండా ఉండలేదు.

– సిహెచ్ వెంకట సోమ శివం, (88) విశ్రాంత ఉద్యోగి

రేపు మాచర్లకు సీఎం వైఎస్ జగన్

మాచర్ల: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు చెప్పారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాచర్లకు చేరుకొని పలు ప్రాంతాలలో పర్యటించిన అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లో అశేష జనాన్ని ఉద్దేశించి మాట్లాడతారని చెప్పారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గానికి రూ.కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర, బహిరంగసభ జరుగుతుందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి, అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాక్షి ఆధ్వర్యంలో సాక్షి మైత్రి మహిళ

బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ





శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయి

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి జూన్ 8వ తేదీ వరకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు.

శిక్షణలో నేర్పించే అంశాలు

- థ్రెడ్డింగ్
- వ్యాక్స్
- పెడిక్యూర్
- మెనిక్యూర్
- బ్లీచింగ్
- స్కిన్‌కేర్
- హెయిర్ ఫాల్ ట్రీట్‌మెంట్
- హెయిర్ కేర్
- వైట్నింగ్ ఫేస్ ప్యాక్స్
- డ్యాండ్రఫ్ ట్రీట్‌మెంట్
- హెయిర్ కట్స్
- హెయిర్ స్టైల్
- హెన్నా ప్రిపరేషన్
- డై అప్లికేషన్
- ఒబెసిటీ అండ్ న్యూట్రిషియన్ డైట్
- బ్రైడల్ మేకప్
- హెయిర్ మసాజ్
- కమ్యూనికేషన్ అండ్ గ్రూమింగ్
- ఫేషియల్స్
- యాంటీ యేజింగ్ థర్మో హెర్బ్ ఫేషియల్స్.

రిజిస్ట్రేషన్ స్వీకరణ తేదీలు

05.05.2024 నుంచి 09.05.2024 వరకు
సమయం : ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు
ఫీజు : రూ.3000

వర్క్‌షాప్ షెడ్యూల్ తేదీలు

10.05.2024 నుంచి 08.06.2024 వరకు
సమయం : ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు

రిజిస్ట్రేషన్, శిక్షణ స్థలం: షి అండ్ ఫైన్ హెర్బల్ బ్యూటీ క్లినిక్, విజయ బిల్డింగ్, జుడియో ఎదురుగా, విజేత సూపర్ మార్కెట్ దగ్గర, బృందావన్ గార్డెన్స్ 6వ లైను, గుంటూరు.

సంప్రదించాల్సిన నంబర్లు - 79896 05955, 99126 71555

ఓటమి భయంతో దుష్ప్రచారం

- ఎమ్మెల్యే మేకతోటి సుచరిత
- ప్రత్యేక ఆకర్షణగా టీవీ యాంకర్ శ్యామల



తాడికొండ: ఓటమి భయంతో ప్రభుత్వంపై చంద్రబాబు దుష్ప్రచారానికి దిగుతున్నారని ఎమ్మెల్యే, తాడికొండ వైఎస్సార్ సీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత విమర్శించారు. తాడికొండ మండలం మోతడక, నిడుముక్కల గ్రామాల్లో టీవీ యాంకర్ శ్యామలతో కలసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీవీ యాంకర్ శ్యామల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అందుబాటులోకి వస్తే ప్రజల వద్ద భూములు దోచుకోవడం కుదరదనే బెంగతోనే బాబు తప్పుడు ప్రచారం చేస్తూ బినామీ ఆస్తులు కాపాడుకునే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. జగనన్నను మళ్లీ 175 సీట్లలో ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్యను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.రత్నకుమారి, నాయకులు తాళ్ల శివ నాగరాజు, మండల కన్వీనర్ బీ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, కె.శేషగిరిరావు, శ్రీనివాసరావు, బెజ్జం సాయి ప్రసాద్, ఎంపీటీసీలు బి.సుశీల, వి.కల్పన, బాకి వెంకట స్వామి, బి.ధర్మరాజు, ఎం.ఏసురత్నం, అత్తోట అక్కయ్య, జి.వెంకటయ్య మాస్టారు, ఎస్.రాజేంద్ర ప్రసాద్, బి.వెంకటేశ్వరరావు, వి.రాజు, సంసోన్ పాల్గొన్నారు.

WANTED

Pre Primary Mother Teachers	- 3
Primary Eng Teachers	- 3
Primary EVS Teachers	- 3
High School Maths	- 2
High School Physics	- 1
High School Social	- 1
High School Hindi	- 1
High School Telugu	- 1

Oxford high School,
Nagaram, Bapatla District.
Walk in for the interview and demo
on 7/06/2024 & 8/06/2024 at 10 am.
Pls Contact: 9392674727, 9908162272

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

- వైఎస్సార్ సీపీ ఆత్మబంధువులు ఆర్యవైశ్యులు
- వ్యాపారవర్గాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలి
- మంత్రి, గుంటూరు పశ్చిమ అభ్యర్థి విడదల రజిని
- హాజరైన వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య, ఎమ్మెల్యే గిరిధర్



సమావేశంలో మట్లాడుతున్న మంత్రి రజిని, వేదికపై ఎమ్మెల్యేలు కిలారి, గిరిధర్

పట్నంబజారు: వైఎస్సార్ సీపీకి ఆర్యవైశ్యులు ఆత్మబంధువులని, అండగా ఉంటామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ అభ్యర్థి విడదల రజిని పేర్కొన్నారు. గుంటూరు పట్టాభిపురం గణపతి రెసిడెన్సీలో గ్రంధి శ్రీమాన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి మంత్రి విడదల రజిని, వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పశ్చిమ ఎమ్మెల్యే, పార్టీ నగర అధ్యక్షుడు మద్దాళి గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి రజిని మాట్లాడుతూ అన్ని వ్యాపార రంగాల్లో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. తమ ఇంటి ఆడబిడ్డగా రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనని, పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్యను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు.

- గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ టీడీపీ హయాంలో మాదిరిగా వ్యాపారులను జగనన్న ప్రభుత్వం ఏ ఇబ్బందులకు గురి చేయలేదని, వారికి అన్ని విధాలుగా సాయంగా నిలిచిందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండమ్మా అని అడుగుతున్న జగనన్న నమ్మకాన్ని గెలింపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని చెప్పారు.
- పశ్చిమ ఎమ్మెల్యే, పార్టీ నగర అధ్యక్షుడు మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు ఎంతో కీలక పాత్ర పోషించనున్నారన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా కిలారి రోశయ్య, గుంటూరు నగరంలో పశ్చిమ నియోజకవర్గంలో రజినమ్మ, తూర్పు నియోజకవర్గంలో షేక్ నూరిఫాతిమాతో పాటు అన్ని నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తారని తెలిపారు. మేలు చేసిన ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకునే స్వభావం కలిగిన వారు ఆర్యవైశ్యులని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నేత నేరేళ్ల సురేష్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



సమావేశంలో మాట్లాడుతున్న కిలారి రోశయ్య, వేదికపై నూరిఫాతిమా తదితరులు

వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్య

పట్నంబజారు: వ్యాపార వర్గాలకు అన్ని విధాలా అండగా ఉండే సంక్షేమ ప్రభుత్వానికి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆటోనగర్‌లో వివిధ వ్యాపార వర్గాలు, పలు అసోసియేషన్‌లు, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం చేయాలనే తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలనలో ఎంతో పాటు పడ్డారన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి గడప వద్దకు చేర్చి, వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నార వివరించారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడుతున్న తనను, తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా నిలబడుతున్న నూరిఫాతిమాను గెలిపించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ గుంటూరు ఆటోనగర్‌కు సంబంధించి ఇప్పటికే అన్ని విధాలా అభివృద్ధి చేశామని తెలిపారు. కార్మిక, వ్యాపార వర్గాలు అధికంగా ఉండే ఆటోనగర్‌ను నంబర్‌వన్ స్థానంలో ఉంచేందుకు కృషి చేసినట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో విద్యావంతురాలైన తన కుమార్తెను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తూర్పు అభ్యర్థి షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముందుకు సాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. తూర్పు నియోజవకర్గాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తామని, కచ్చితంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గులాం రసూల్, జియా వుర్ రెహమాన్, నేరేళ్ల సురేష్, యడ్ల నాగమల్లేశ్వరరావు, అట్లాస్ రహమతుల్లా, అబ్దుల్ కర్ణుమ, అబిద్, ఎస్ఎంఎస్, షరీఫ్, మున్వర్, సలీం, మూరద్, ఆసీఫ్, జానీ, సర్దార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటోనగర్‌కు చెందిన పలువురు ముబీన్, ఇర్ఫాన్, హమీద్, ఖుద్దూస్, మస్తాన్, రోషన్, ఛాన్, పార్టీలో చేరారు.

పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రభుత్వ నిధులతో పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పించిన విద్యాశాఖ
- నియోజకవర్గానికి ఒక ఎంఈఓ నోడల్ అధికారిగా పనుల పర్యవేక్షణ
- తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్, టాయిలెట్స్ నదుపాయాల కల్పన
- మౌలిక వసతులకు నిధులు విడుదల చేసిన రిటర్నింగ్ అధికారులు



గుంటూరులో నాడు- నేడు ద్వారా ఆధునికీకరించిన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం

గుంటూరు ఎడ్యుకేషన్: సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా గుంటూరు జిల్లావ్యాప్తంగా 289 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నియోజకవర్గానికి ఒక ఎంఈఓను నోడల్ అధికారిగా నియమించిన ఉన్నతాధికారులు ఎన్నికల సంఘ నిబంధనల మేరకు అవసరమైన పనులను పూర్తి చేయించారు. ఈ విధంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,915 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటైన 289 పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, ఫర్నీచర్ సదుపాయాలను స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్‌తో పూర్తి చేశారు. అదే విధంగా నాడు- నేడు మొదటి దశలో ఆధునికీకరించిన పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉండటంతో రెండో దశలో చేపట్టిన పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించారు. జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పరిధిలోని 1,915 పోలింగ్ కేంద్రాల్లో 1,630 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా విద్యాశాఖ పరిధిలో ఉండగా, మిగిలినవి మున్సిపల్, ఎయిడెడ్ యాజమాన్యాల్లోని పాఠశాలల్లో ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల్లో 80 శాతానికి పైగా నాడు-నేడు ద్వారా అభివృద్ధి పర్చిన పాఠశాలల్లోనే ఉండటంతో ఆయా కేంద్రాల్లో వసతుల కల్పనకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేకుండా ఎంఈఓలు, ఆయా పాఠశాలల హెచ్ఎంలను సమన్వయపరచుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎయిడెడ్ పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, ఫర్నీచర్ ఏర్పాట్లు సంబంధిత యాజమాన్యాలకు అప్పగించారు. కొత్తగా ఫర్నీచర్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా అవసరమైన ఫర్నీచర్‌ను సమీపంలోని పాఠశాలల నుంచి తెచ్చుకునే వెసులుబాటు కల్పించారు. పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్లు నిధులు విడుదల చేశారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోనూ విద్యాశాఖ ద్వారా నిధులు విడదలయ్యాయి.



పాఠశాలలో రూమ్‌ల వారీగా వేసిన నంబర్లు

పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కోసం పూర్తిస్థాయిలో సిద్ధం చేశాం. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన 289 పాఠశాలలు నాడు-నేడు ద్వారా అభివృద్ధి పరచినవే ఉండటంతో ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. మౌలిక వసతుల కల్పనకు ఎన్నికల సంఘ అనుమతితో పనులు పూర్తి చేయించాం. 90 శాతం విద్యాశాఖ యాజమాన్యంలోనే ఉండటంతో ఆయా కేంద్రాల్లో స్కూల్ మెయింటెనెన్స్ నిధులతో పనులు చేయించాం. నాడు-నేడు ద్వారా ఆధునికీకరించిన పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం రాలేదు.

– జి.విజయలక్ష్మి, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త

మళ్లీ జగనన్నను సీఎంగా చేసేందుకు సిద్ధం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్
- నగరాలులో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

గుంటూరు రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. నగరాలులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. బలసాని మాట్లాడుతూ జగనన్న ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని అది చూసిన చంద్రబాబు పేదలను ఎలాగైనా అణగదొక్కాలని చేయలేని హామీలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు ఆరోపించారు. బాబును ప్రజలు నమ్మవద్దని హితవు పలికారు. ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శాలివాహన, కుమ్మర కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, డివిజన్ కన్వీనర్ ఆరిక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసలు

గుంటూరు రూరల్: జగనన్న సంక్షేమం, అభివృద్ధి చూసి ప్రతి ఒక్కరూ జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం నగరంలోని ఎమ్మెల్యే అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో వేముల భారతి, బాజీ, ఆర్అండ్‌బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి ఆధ్వర్యంలో స్వర్ణభారతీనగర్‌కు చెందిన వంద కుటుంబాలు, గోరంటకు చెందిన కాపులు 200 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. డివిజన్ కన్వీనర్ జల్లేపల్లి వేణుబాబు ఆధ్వర్యంలో గోరంట్ల కోదండరామనగర్‌కు చెందిన వంద కుటుంబాలు, క్లస్టర్- 2 ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

TEACHERS REQUIRED FOR A CBSE SCHOOL

Trained expert teachers with fluency in English should apply for the following posts at a CBSE school.
- ACADEMIC STAFF FOR CLASSES 1 TO 10 : English, Maths, Social Studies, Biology, Telugu & Hindi
- NTT's for NURSERY TO UKG.
- PHYSICAL DIRECTOR AND OTHER SPORTS COACHES.

Attractive salaries for deserving candidates.
Interested candidates should apply on or before 16th May, 24.
Email : info@prodigyvidyalay.com Website: www.prodigyvidyalay.com
WhatsApp No. 7780596491 or 7997054992.
PRODIGY VIDYALAY
BUDAMPADU, PONNUR ROAD, GUNTUR

మణిపాల్ హాస్పిటల్‌లో హెర్నియాపై ముగిసిన వర్క్‌షాప్



లబ్బీపేట(విజయవాడతూర్పు): మణిపాల్ హాస్పిటల్స్, అసోసియేషన్ ఆఫ్ వరల్డ్–రెనోవ్డ్ సర్జన్స్ కన్సార్టియం భాగస్వామ్యంతో విజయవాడలోని హోటల్ తాజ్ వివంతాలో రెండు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. హెర్నియాకు సంబంధించి వైద్యరంగంలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ఆసక్తి ఉన్న వైద్య నిపుణులు, పలువురు ఔత్సాహికులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు. మణిపాల్ హాస్పిటల్స్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ జె.సురేంద్ర మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్ విజయవంతమైందని, దేశ నలుమూలల నుంచి 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారన్నారు. 18 లైవ్ ఆపరేషన్లు(ఓపెన్, లాపరోస్కోపిక్, రోబోటిక్) జరిగాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధాకర్ ఈ వర్క్ షాప్ ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

HOME TUTIONS

- Suhaas tutions, Home Tutions available for all classes (State, CBSE, ICSE Syalabus) IIT Maths, Inter (Maths, Physics & Chemistry) Hindi & English. for all classes available 9491984989

REAL ESTATE

- ఓనస్ కన్‌స్ట్రక్షన్ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ చైతన్య స్కూల్ దగ్గరలో 115 చ॥గ॥ పడమర ఫేస్ G+1 బిల్డింగ్ & అంజనేయకాలనీ Opp: భవానిపురంలో 148 చ॥ ఉ/ఫే స్థలం అమ్మకం కలదు. 8019745977
- గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అప్రూవ్డ్ లేఅవుట్‌లోని కార్నర్ ఫ్లాట్ చ॥గ॥ 10200 & ఈ వెంచర్ నందు 60 Flats, 1000 Sft, 2BHK, 21 లక్షలు మాత్రమే 9966960009
- ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా, కాంట్రాక్ట్ పద్ధతిన ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. స్కందమాత ఎంటర్‌ప్రైజెస్, అడవితక్కెళ్ళపాడు రోడ్డు నల్లపాడు పోలీస్‌స్టేషన్ ఎదురు, గుంటూరు. ప్రొ॥ కె.సోమశేఖరరావు. 9885043899
- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ఫ్లాట్స్ ఆ/కొనవచ్చు ఫ్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677
- గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

FLAT FOR SALE

- అరివిల్లు రియల్ ఎస్టేట్ అమరావతి రోడ్డు అన్నపూర్ణ నగర్ నార్త్ ఫేసింగ్ 1800sft,3బెడ్‌రూమ్ 83లక్షలు, ఏసీలు, గ్రీజర్స్, ఫుల్‌ఫినిష్డ్. 9030807472
- గుంటూరు కొరిటిపాడు, సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1680 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీ టు ఆక్యుపై : 7569462496

HOUSE FOR SALE

- అరివిల్లు రియల్ ఎస్టేట్ అమరావతి రోడ్ నగరాలు 82 లక్షలు 2 స్టేర్స్ హౌస్ N/ఫేస్ 75 లక్షలు సింగిల్ స్టేర్ హౌస్ W/ఫేస్ 1.20 లక్షల 2 స్టేర్స్ హౌస్ E/ఫేస్. 9030807472
- గుంటూరు సిటీలో ఇళ్ళ మధ్యలో కాకాని రోడ్డు నందు బ్యాంక్‌లోన్‌లో ఉన్న 100 గజాలు నూతనంగా నిర్మించిన 3 అంతస్తులు నెలకి 25,000/-అద్దె వచ్చు భవనం అమ్మకం కు కలదు. 9292909090
- గుంటూరు సిటీ అమరావతి రోడ్‌కి గ్రీన్‌వ్యాలీ సమీపంలో 215 చ॥గ॥ స్థలం డూప్లెక్స్ లేక G+1 ఇండిపెండెంట్ హౌస్ 2500 sft నుండి చ॥అ॥ 6200/- గ్రౌండ్ వాటర్, మున్సిపల్ లైట్, బ్యాంక్‌లోన్. ఫోన్: 9848510021.

OLD BUILDINGS

- పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

- గ్రీన్ గోల్డ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ నందు అతి తక్కువ ధరకై ఓపెన్ ప్లాట్స్ కలవు.ప్రారంభధర చ॥గ॥ 2999, వెంచర్ నందు 30అ॥రోడ్లుకలవు. 9393097999, 6300801289
- నాగార్జున యూనివర్సిటీ ప్రక్కన మెయిన్ రోడ్డు నుండి 3rd బిట్ 550 చ॥గ॥ ఓపెన్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 90142 95575, 70983 99999

TOLET COMMERCIAL

- 15000 SFT కమర్షియల్ బిల్డింగ్ షాపింగ్ మాల్స్‌కు, సూపర్‌బజార్, రిలయన్స్ మార్ట్, మోర్, బిగ్‌సి లాంటి పెద్ద ఆఫీసులకు రెంటల్ లీజుకు ఇవ్వబడును. స్థలం: SBI బజార్ బ్రాంచ్ బ్యాంకు ఎదురు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా. 9059175775, 9550199608

SERVICES

- CC కెమెరాలు అమర్చబడును. మరియు అద్దెకు ఇవ్వబడును & సోలార్ ప్యానెల్స్ అమర్చబడును. సంప్ర॥ 9440085334, 9160488582

BOREWELLS

- విజయబోర్‌వెల్స్4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

BUSINESS OFFER

- కంపెనీస్ పెట్టి ఇన్వెస్ట్‌మెంట్ లేక ఖాళీగా ఉన్నారా! మేము ఇన్వెస్ట్‌మెంట్ చేయాలి అనుకుంటున్నాం కొత్తరంగాలకు కొత్త ఐడియాస్, ఇన్వెస్ట్ చేయగలం. సంప్ర: 70320 26999
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710

HEALTH CARE

- కీళ్లనొప్పులు, డిస్క్ ప్రాబ్లమ్స్, పక్షవాతం, సోరియాసిస్, సెక్స్ సమస్యలు మొ॥గు వాటికి కొట్టక్కల్ ఆర్య వైద్యశాల - కేరళ మందులతో సత్వర పరిష్కారం. సంప్ర॥ 9440870099
- రవి కార్డియాక్ & డయాబెటిక్ కేర్ సెంటర్, పొన్నూరు. గుండెనొప్పి, ఆయాసము, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ కోవిడ్ జ్వరములు, పురుగు మందు, కాన్పులు, స్త్రీల సమస్యలకు కీళ్ల నొప్పులు అన్ని మెడికల్ ఎమర్జెన్సీలకు ICU, వెంటిలేటర్లు, ECHO, అంబులెన్స్ ఫార్మసి 24/7, స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి డాక్టర్ల పర్యవేక్షణలో డా॥నల్లమోతు దూతరాణి. 7207370180

MACHINARY SALE

- RAYMOND 5 Roller & 3 Roller Mill Good condition for sale. Sri Devi Minerals. PH: 9952438688 / 9790798855 / 8667519845

PEST CONTROL

- చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ. లాస్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

- రాజధాని రైతుబజారు కూరగాయల షాపులో అమ్మడానికి స్త్రీ/పు కావలెను. వ:18-35సం॥ లోపు.టైం:6AM-1PM, 4PM-9PM. జీ:10000 -12000.టీ,టిఫిన్ కలదు 9889905473
- గుంటూరులోని హోమ్ ఫుడ్స్ నందు పిండి వంటలు, పాకాలు వచ్చిన వంట మనిషి (ఆడవారు) కావలెను. సంప్ర॥ 8309819518
- గుంటూరులోని లక్ష్మి జనరిక్ ఫార్మసీ బ్రాంచీలలో పనిచేయుటకు M/F స్టాఫ్ కావలెను. సంప్ర॥ 9866011863
- గుంటూరు బస్టాండ్ వద్ద ఇంటర్ నెట్ & జీరాక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన M/F వారు కావలెను. సంప్ర॥ 8912345688
- Mom & Daughters బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్ & వాచ్‌మెన్ కావలెను. మంచిజీతం. పోస్టల్ కాలనీ 3వలైను, అమరావతిరోడ్, గుంటూరు 9160589272
- Wanted Teachers, Mother Teachers Class-II, Lady Teacher for Sci(III-VII), Higher section Phy, Eng, Hin (VIII-X). GKR High School, Pattabhipuram, 1st line 9493785964
- Wanted Teachers to teach all subjects Nursery to 10th class. Preferabble Christians. Attractive Salary. Cont: email - prasanna@moriah.school 8019535068
- Wanted Marketing Executives qualifications any degree, exp : 2 - 3 years. Bike must 9177721609
- Wanted Receptionist. Degree & Computer & Staff Nurse (ANM or GNM) for SIMS Hospital, Kothapet, Guntur 7799200404
- అనుభవజ్ఞులైన ఫుల్‌టైమ్ Tally అకౌంటెంట్ కావలెను. GST రిటర్న్స్ మరియు ఇంకమ్‌టాక్స్ అనుభవం ఉండాలి. మహాలక్ష్మి ఇండస్ట్రీస్, మంగళగిరి. 9581555529
- నరసరావుపేటలోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు బండి నడపడం, వంట చేయటం తెలిసిన అటెండర్ కావలెను. జీతం: 10,000/- 6301258661, 8985689991
- కాపీరైటర్స్ కమ్ ప్రూఫ్‌రీడర్స్ కావలెను. MA, తెలుగు టూ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టూ తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయగల సామర్థ్యం. తమ రెజ్యూములను hoavtjobs@gmail.com కు పంపగలరు.
- మీ ప్రాంతంలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. ఎటువంటి రుసుము లేదు. Whatsapp. 7013518449
- 10th,ఇంటర్‌కు,ఇంగ్లీష్,హిందీ,తెలుగు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్‌కు & కంప్యూటర్ ప్యాకేజీస్, టెలికాలర్స్, P/F రిసెప్షనిస్ట్ కావలెను లేడీస్‌కు ప్రాధాన్యం,బ్రాడీపేట,గుంటూరు. 8639024439
- Godrej interio, Guntur requires sales executives (male & female), Drivers. 7095951269
- Wanted Office Executive: Skills Required, Good Computer Operating Skills (MS Office etc), Good Communication Skills, Good Profile Coordinating Skills, Must be of Leastagranvate. Share your resume at support@lingasaa.com Lingasaa Technologies Pvt. Ltd. Guntur
- Intel High School Perecherla Wanted English, Telugu, Social Teachers to Teach 7th to 10th Classes in English Medium Salary Rs. 18000 to Rs. 25000 Contact: 99080 98073
- రేపల్లె దగ్గరున్న భారత్ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. చదువు, వయస్సు, అనుభవం ఇంత కావాలని నిబంధన లేదు. వసతి+ మంచి జీతం+శిక్షణ ఇవ్వబడును. 92461 64672
- గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థ ఆఫీసు నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ జీతం+ కమీషన్. 9581055942, 7386745733
- గుంటూరుసిటీలో 12గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. వయసు: 25-55 సం॥ వరకు శ్రీసాయి సెక్యూరిటీ సర్వీసెస్. ఫోన్: 7396160059, 9885789409
- పల్నాడు మరియు గుంటూరు జిల్లాలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అన్ని బ్రాంచిలలో, రికవరీ & లీగల్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన 30సం॥ల లోపు యువకులు కావలెను. మంచి జీతంతో పాటు ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. సెల్ : 8328116389, 9441952235, 8978923590
- ఆయిల్ కంపెనీ నందు 10th క్లాస్ చదివిన గుమస్తా, లైసెన్స్ కలిగిన ఆప్పే ఆటో డ్రైవర్ మరియు మురావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ : 7842345687, 8712346578
- అన్నపూర్ణ లాడ్జి నందు పనిచేయుటకు మేల్, ఫీమేల్ రిసెప్షనిస్ట్ & సూపర్‌వైజర్ కావలెను. సం॥ అన్నపూర్ణలాడ్జి ఏసీ, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురు, గుంటూరు. 6304963589, 8581816799
- 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీలకు ఫ్రీగా అల్లిక డిజైనింగ్ వర్క్ నేర్పించబడును. నో ఫీజ్, వర్క్ నేర్పించి జాబ్ ఇవ్వబడును. జీ:10,000/-, 4వలైను, లక్ష్మీపురం సంప్ర॥ 7093333233
- గుంటూరు అమ్మ ప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ఏఎన్ఎం, జీఎన్ఎం నర్సులు, కాంపౌండర్లు, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ ఫార్మ్-డి చదివిన వారు కావలెను. సీనియర్లకు 8గం॥ షిఫ్ట్ కలదు. 957 3399 265
- గుంటూరులోని మా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. టార్గెట్స్ లేకుండా జీ: 8000/- చుట్టుగుంట పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 8500347967
- Montessori schools GNT wanted teachers for KG to 10th all subjects IIT Academic incharges PET Fluency in English is must. 6305028254
- శ్రీ కాంతి హోమ్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సింగ్ సిబ్బంది ఆడ/మగ వారు తెనాలి, రేపల్లె, గుంటూరు ఏరియాలలో పనిచేయుటకు కావలెను. జీ:16-25వేలు. 7893145549 / 7995123705
- గుంటూరు హోమ్ కేర్ సర్వీసెస్, శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు పెద్దవారిని, పేషెంట్లను చూసుకోనుటకు వర్కర్స్ 24/7 కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీ:15000-18000 9010996737, 9030038481
- Urgent Requirement for SSNP school CBSE Martur, Bapatla. Eng. MA B.Ed-1, BA B.Ed -1, Maths MSc B.Ed-1 B.Sc B.Ed -2, Science B.Sc B.Ed -2, M.Com- 1, MBA -1 MCA -1, Computer & Admin assistants -2 Male & Female Warden-2, Nurse -1, PRO -1 Ph. 93986 67894, 91004 63624.
- విజయవాడలో పెద్దవారిని/బెడ్ పేషెంట్లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F ఆయాలు, నర్సులు కావలెను. వసతి + భోజనం + మంచి జీతం. 91608 35559, 98850 25559
- చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు గోడౌన్ ఇన్‌ఛార్జ్-2 సూపర్‌వైజర్స్-1 సేల్స్ మెన్స్-4 డెలివరీ బాయ్స్-2 కావలెను. చీరాల పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇవ్వబడును. 99011 26688.
- SBI - లైఫ్ చీరాల బ్రాంచ్ నందు డెవలప్‌మెంట్ మేనేజర్స్ (ఖాళీలు-06) గా పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం + డిగ్రీ అర్హత గల వారు M/F కావలెను. మంచి జీతం 99493 52819
- చీరాల నటరాజ్ జ్యూయలరీ మార్ట్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను వయస్సు 21-30 ఆకర్షణీయమైన జీతం ESI , PF సౌకర్యం 92087 99999
- చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు కావలెను 18 నుండి 30 సం॥ జీతం 10 వేలు చీరాల వారికి ప్రాధాన్యం 96034 63553
- బ్రాహ్మణుల ఇంట్లో వుండి 24 గం. ఇంటి పని వంటపని చేయుటకు మనుషులు కావలెను. 24 గం॥ బేబి కేర్ టేకర్ కావలెను. జీ॥ 20-30 వేల బ్రాహ్మణులు కావలెను. 9676744152, 9492004554
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95028 15217
- TV Installation Engineers Require at Narasaraopet & Piduguralla for Sony Service. Salary 20k # 12/1 Arundelpet Guntur. 9704887799, 9246227722
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9848888208,8578833520.
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024
- గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737
- ఖమ్మంలో పొలిటికల్ క్యాంపెన్ కొరకు యువతీ/యువకులు కావలెను. డైలీ 1000/-. ఫోన్: 9985433124

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెల్లర్ లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.